ఈరోజు
# తెలంగాణ
ప్రజల ఆయుధం..

**విలేకరులు కావలెను**

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 111 మంగళవారం 13-5-2025

# ఉగ్రవాదం అంతం ఇదే
# భారత్ అజెండా


- పాక్ వేటిని చూసుకుని గర్వించిందో... భారత్ వాటిని దారుణంగా దెబ్బతీసింది : ప్రధాని మోదీ
- జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగం
- భారత్ సత్తా ఏంటన్నది పాక్‌కు అర్థమైందని వెల్లడి
- భారత్ కొట్టిన దెబ్బకు పాక్ నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిందన్న ప్రధాని
- కనీసం పాక్ యుద్ధవిమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితి కల్పించామని వివరణ

**న్యూఢిల్లీ :** ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా మన సైన్యం వారిని దెబ్బ తీసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. సైనికుల పరాక్రమం, సాహసాలకు సెల్యూట్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఆయన తొలిసారి జాతి నుద్దేశించి ప్రసంగించారు. ."గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని, సంయమనాన్ని చూస్తున్నాం. నిఘా వర్గాల సామర్థ్యం, శాస్త్ర సాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణ దళాలు చూసిన ధైర్య సాహసాలు దేశానికి తలమానికం.. పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరి అడిగి మరీ కుటుంబ సభ్యుల ముందు కాల్చి చంపారు. ఈ ఉగ్ర దాడితో దేశమంతా నివ్వెర పోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించింది" పౌరులు, పార్టీలు అన్నీ ఏకతాటి పైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి.

భారతీయ మహిళల నుదిటిపై సిందూరం తుడిచేసే వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్..ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా భారత్ దెబ్బ తీసింది. ఉగ్రవాదుల శిబిరాలపై భారత మిస్సైళ్లు, డ్రోన్లు కచ్చితమైన లక్ష్యంతో దాడులు నిర్వహించాయి. బహావల్పూర్, మురుద్కే లాంటి తీవ్రవాద స్థావరాలపై దాడి చేసి భీతావహ పరిస్థితిని భారత్ సృష్టించింది.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులు, ఉగ్రవాద సానుభూతిపరులకు ఏం చేస్తుందో భారత్ చెప్పింది. పాక్ గర్వంగా చెప్పుకొనే మిస్సైళ్లను ధ్వంసం చేశాం. పాకిస్థాన్ విమానాలు గాల్లోకి ఎగరలేని పరిస్థితిని భారత్ తీసుకొచ్చింది. భారత్ చర్యలకు బెంబేలెత్తి పోయిన పాకిస్థాన్ కాల్పుల విరమణకు ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరిగెత్తుకుంటూ వచ్చారు ."ఎలాంటి దుస్సాహసానికి పాక్ తెగబడినా భారత్ దళాలు చావు దెబ్బ కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని విస్పష్టంగా చెప్పాయి. ఉగ్రవాదంపై భారత్ షరతుల మేరకే చర్చలు ఉంటాయి. భారత్ నిర్ణయాలకు అనుగుణం గానే చర్చలు సాగుతాయి. పాకిస్థాన్

మిగతా 2లో




# మూడు లక్షల కోట్ల పెట్టుబడులు.. లక్ష ఉద్యోగాలు



- బలమైన ఆర్థిక వ్యవస్థ సాధించడమే లక్ష్యం - రేవంత్ రెడ్డి
- దీనికి అందరి సహకారం అవసరం అన్ని అవకాశాలున్న ఏకైక నగరం హైదరాబాద్
- తెలంగాణ రైజింగ్‌తో కార్యచరణదిశ్రె పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో తెలంగాణ ముందంజ పెట్టుబడులతో ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు రేవంత్ పిలుపు

**హైదరాబాద్:** తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా ముందుకు కొనసాగుతున్నామని, అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఈ నేపథ్యంలోనే ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో సోనాటా సాఫ్ట్‌వేర్ కొత్త క్యాంపస్ ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో హైదరాబాద్ దూసుకుపోతోందని హైదరాబాద్ కు బ్రాండ్ అంబాసడర్లుగా మారాలని.. మన విజయాలను ప్రపంచానికి చూపాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటిగా పేరుపొందిన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని ఇంకా మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లకు తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నిరుద్యోగులకు తమ ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్‌తో పాటు ఇంకా అనేక రంగాల్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ కు హబ్‌గా మారిందన్నారు. ఏఐ-రెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందన్నారు. నగరంలో అనేక ప్రముఖ కంపెనీలు తమ క్యాంపస్ లను విస్తరిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం

మిగతా 2లో



2లో

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

- 20 మంది నక్సల్స్ హతం



# అణుయుద్ధంతో జరిగే వినాశనాన్ని ఆపాను: ట్రంప్

**వాషింగ్టన్:** ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్‌పాకిస్థాన్‌లమధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ పరిస్థితులు చూసి అంతా యుద్ధం వస్తుందని భావించారు. కానీ, అనూహ్యంగా ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చాయి. అయితే ఇది అమెరికా వల్లే జరిగిందని ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు.(కాగా,కాల్పుల విరమణ ఒప్పందంపై భారత్(పాకిస్థాన్‌ల డిజిఎంవోలు చర్చలు జరిపారు. హాట్‌లైన్ ద్వారా ఇరు దేశాల అధికారులు గంటపాటు ఈ అంశంపై చర్చించారు. అంతేకాక.. రాత్రి

మిగతా 2లో

# రాష్ట్రంలో 3 రోజుల పాటు వర్షాలు!



**హైదరాబాద్:** రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ అలర్ట్ ఇచ్చింది. వేసవి ఎండలతో పడుతున్న ఇబ్బందుల నుంచి ఉపశమనం కలగనుందని తెలిపింది. రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు కురిస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. పలు ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన దట్టమైన ఈదురుగాలులతో భారీ వర్షం పడనుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు

మిగతా 2లో

# ఆఫ్ఘనిస్థాన్‌లో వినోదం, మీడియాపై ఉక్కుపాదం




# టిజిఐఐసి భూములను తాకట్టు పెట్టే కుట్ర






# వడదెబ్బకు ధాన్యపు కుప్పలపైనే అన్నదాత మృతి.. ఇది ప్రభుత్వ హత్యే : కెటిఆర్

మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన గుగులోతు కిషన్ (51) అనే రైతు పంట కొనుగోలు కేంద్రం వద్ద వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన కెటిఆర్ స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఓవైపు ముఖ్యమంత్రి అందాల పోటీల్లో మునిగితేలుతుంటే, మరోవైపు వడదెబ్బకు తాళలేక ఓ రైతు ధాన్యపు కుప్పలపైనే ప్రాణాలు విడిచిన దురదృష్టకర పరిస్థితి కనిపిస్తోందని, ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యే అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి, రుణమాఫీ పేరిట మోసం చేసి,

మిగతా 2లో

ఈరోజు తెలంగాణ ప్రజల ఆయుధం..

మంగళవారం 13 మే 2025

# ఉగ్రవాదం అంతం ఇదే భారత్ అజెండా

అణు బ్లాక్మెయిలింగ్ ఇక సహించేది లేదు. అణు శక్తి, అణ్వాయుధాల ఆధారంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే, భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. ఉగ్రవాదం ఏ రూపంలో ఎక్కడ ఉన్నా భారత్ తుద ముట్టించి తీరుతుంది" అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు..

**ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఇవే...**

1) మన బలం, సంయమనం ప్రపంచం చూసింది. ఆపరేషన్ సింధూర్‌లో మన సైనికులు అసమాన ధైర్యం ప్రదర్శించారు. వారి పరాక్రమాన్ని దేశంలోని ప్రతి తల్లికి, సోదరికి, కూతురికి అంకితం చేస్తున్నా.

2) ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు చూపించిన క్రూరత్వానికి దేశం, ప్రపంచం దిగ్భ్రాంతికి గురయ్యాయి. దేశ సమైక్యతను దెబ్బతీయాలని చూసిన వారికి ఇది గుణపాఠం.

3) ఈ దాడి తర్వాత దేశం మొత్తం ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. మన సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చాం.

4) మన సోదరీమణుల నుదుట నుంచి సింధూరం తుడిచేస్తే ఏమవుతుందో ఇప్పుడు ప్రతి ఉగ్రవాదికి, ఉగ్రవాద సంస్థకు తెలిసింది.

5) ఆపరేషన్ సింధూర్ కేవలం పేరు కాదు, కోట్లాది మంది భారతీయుల భావోద్వేగాల ప్రతిబింబం. మే 6 అర్ధరాత్రి, మే 7 తెల్లవారుజామున ప్రపంచం మొత్తం ఈ ప్రతిజ్ఞ ఫలితాన్ని చూసింది. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడి చేసింది.

6) భారత్ ఇంత పెద్ద నిర్ణయం తీసుకుంటుందని ఉగ్రవాదులు ఊహించలేదు. దేశం ఐక్యంగా ఉన్నప్పుడు, దేశం ముందుంటే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటాం.

7) పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత క్షిపణులు, డ్రోన్లు దాడి చేసినప్పుడు ఉగ్రవాదుల ధైర్యం దెబ్బతింది. బహావల్‌పూర్, మురీద్కే వంటివి ప్రపంచ ఉగ్రవాద విశ్వవిద్యాలయాలు.

8) ప్రపంచంలో జరిగిన అన్ని పెద్ద ఉగ్రవాద దాడులకు ఈ స్థావరాలతో సంబంధం ఉంది.

9) ఉగ్రవాదులు మన సోదరీమణుల సింధూరాన్ని తుడిచేశారు. అందుకే మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం.

10) భారత్ చర్యతో పాకిస్తాన్ నిరాశకు, తీవ్ర నిస్పృహకు లోనైంది. దాని దుస్సాహసంతో భారత్‌పై దాడి చేసింది.

11) పాకిస్తాన్ మన పాఠశాలలు, కళాశాలలు, ఆలయాలు, గురుద్వారాలు, ఇళ్లను లక్ష్యంగా చేసుకుంది. మన సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. కానీ అందులో అది బెడిసికొట్టింది.

12) పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులు భారత్ ముందు ఎలా ఛిన్నాభిన్నమయ్యాయో ప్రపంచం చూసింది. భారత వైమానిక రక్షణ వ్యవస్థ వాటిని గాల్లోనే కూల్చివేసింది.

13) పాకిస్తాన్ సరిహద్దులో యుద్ధానికి సిద్ధమైంది, కానీ భారత్ పాకిస్తాన్ గుండెపై దాడి చేసింది. భారత డ్రోన్లు, క్షిపణులు ఖచ్చితంగా దాడి చేశాయి.

14) భారత్ దాడి తర్వాత పాకిస్తాన్ తప్పించుకునే మార్గాల కోసం వెతికింది. ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలను తగ్గించాలని వేడుకుంది. మే 10న పాకిస్తాన్ సైన్యం మన డీజీఎంఓను సంప్రదించింది.

15) పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం. భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలు, సైనిక దుస్సాహసాలకు పాల్పడబోమని పాకిస్తాన్ వేడుకున్నప్పుడు మేము దానిని పరిగణించాం.

16) పాకిస్తాన్ ఉగ్రవాద, సైనిక స్థావరాలపై మా ప్రతీకార చర్యను ప్రస్తుతానికి నిలిపివేశాం. రాబోయే రోజుల్లో పాకిస్తాన్ ప్రతి అడుగును పరిశీలిస్తాం.

17) భారత సైన్యం అప్రమత్తంగా ఉంది. సర్జికల్ స్ట్రైక్, వైమానిక దాడి తర్వాత ఇప్పుడు ఆపరేషన్ సిందూర్ భారత ఉగ్రవాద వ్యతిరేక విధానం.

18) ఉగ్రవాదంపై పోరాటంలో ఆపరేషన్ సిందూర్ కొత్త ఒరవడిని సృష్టించింది.

19) భారత్‌పై ఉగ్రవాద దాడి జరిగితే తగిన ప్రతీకారం తీర్చుకుంటాం. ఉగ్రవాదానికి మూలాలను ధ్వంసం చేస్తాం.

20) ఎలాంటి అణు బెదిరింపులనూ భారత్ సహించదు. దానిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

21) ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే ప్రభుత్వాన్ని, ఉగ్రవాద నాయకులను వేర్వేరుగా చూడం. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం పాకిస్తాన్ నిజస్వరూపం చూసింది.

22) యుద్ధభూమిలో ప్రతిసారీ పాకిస్తాన్‌ను ఓడించాం. ఈసారి ఆపరేషన్ సిందూర్ కొత్త అధ్యాయం లిఖించింది.

23) ఈ ఆపరేషన్‌లో మన దేశీయ ఆయుధాల సామర్థ్యం రుజువైంది.

24) అన్ని రకాల ఉగ్రవాదులపై మనమందరం ఐక్యంగా ఉండాలి. మన ఐక్యతే మన బలం. ఇది యుద్ధాల యుగం కాదు, ఉగ్రవాద యుగం కూడా కాదు.

25) ఉగ్రవాదంపై సున్నా సహనం ఉత్తమ ప్రపంచానికి హామీ.

26) పాకిస్తాన్ సైన్యం, ప్రభుత్వం ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న తీరు ఒకరోజు పాకిస్తాన్‌నే నాశనం చేస్తుంది. దాని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేయడం తప్ప వేరే మార్గం లేదు.

27) భారత్ వైఖరి స్పష్టంగా ఉంది %-% ఉగ్రవాదం, చర్చలు కలిసి ఉండలేవు. ఉగ్రవాదం, వ్యాపారం కలిసి నడవలేవు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవు.

28) నేను ఈరోజు ప్రపంచ సమాజానికి చెబుతున్నాను. పాకిస్తాన్‌తో చర్చలు జరిగితే అది ఉగ్రవాదం గురించే. పాకిస్తాన్‌తో చర్చలు జరిగితే అది పీఓకే గురించే.

29) నేడు బుద్ధ పూర్ణిమ. శాంతి మార్గాన్ని బుద్ధుడు మనకు చూపించాడు. ప్రతి భారతీయుడు శాంతియుతంగా జీవించాలి, అభివృద్ధి చెందిన భారతదేశ కలను సాకారం చేసుకోవాలి. అందుకే భారత్ బలంగా ఉండాలి. అవసరమైతే ఆ బలాన్ని ఉపయోగించుకోవాలి. గత కొన్ని రోజులుగా భారత్ అదే చేస్తోంది

.30) భారత సైన్యానికి, సాయుధ దళాలకు మరోసారి నా వందనాలు. భారత్ మాతాకీ జై.

# ఆఫ్ఘనిస్థాన్‌లో వినోదం, మీడియాపై ఉక్కుపాదం

- ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ల పాలనలో కఠిన ఆంక్షలు
- ఇటీవల చెస్, సంగీతం, విదేశీ చిత్రాలు, వీడియో గేమ్స్‌పై నిషేధం - మహిళల విద్య, ఉపాధి, ప్రయాణాలపై తీవ్ర ఆంక్షలు
- పురుషులకు గడ్డం తప్పనిసరి, మీడియాపైనా నిబంధనలు - గర్భనిరోధక సాధనాల విక్రయంపై నిషేధం విధింపు

**ఆఫ్ఘనిస్థాన్:** ఆఫ్ఘనిస్థాన్‌లో 2021 ఆగస్టులో తిరిగి అధికారం చేపట్టినప్పటి నుండి తాలిబన్లు ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపేలా కఠినమైన ఆంక్షలను విధిస్తున్నారు. వినోదం, విద్య, వ్యక్తిగత స్వేచ్ఛ సహా అనేక రంగాలపై ఈ నిబంధనల పర్వం కొనసాగుతోంది. ముఖ్యంగా మహిళలు, బాలికల హక్కులను హరించేలా ఈ ఆంక్షలు ఉండటం అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తోంది.ఇటీవల, చదరంగం (చెస్) ఆటపై కూడా తాలిబన్లు నిషేధం విధించినట్లు 'ఖామా ప్రెస్' అనే వార్తా సంస్థ వెల్లడించింది. వినోదం, క్రీడలపై తాలిబన్లు విధిస్తున్న ఆంక్షల పరంపరలో ఇది తాజా పరిణామం. అంతకుముందే, పశ్చిమ నగరమైన హెరాత్‌లో విదేశీ చిత్రాలు, వీడియో గేమ్స్, సంగీతం వంటివి ఇస్లాంకు విరుద్ధమని పేర్కొంటూ వాటిని నిషేధించారు. గతంలో (1996-2001) అధికారంలో ఉన్నప్పుడు విధించినట్లుగానే, జీవం ఉన్న ప్రాణుల చిత్రాలను మీడియా ప్రచురించరాదని తాలిబన్ల నైతిక మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది.

**మహిళల స్వేచ్ఛపై తీవ్ర ఆంక్షలు**

తాలిబన్ల నిబంధనలు ప్రధానంగా మహిళల హక్కులు, స్వేచ్ఛను లక్ష్యంగా చేసుకున్నట్లు కనిపిస్తోంది. ప్రాథమిక విద్య తర్వాత బాలికలు ఉన్నత విద్యను అభ్యసించడాన్ని నిషేధించారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళల గొంతు వినిపించకూడదని, వారు క్రీడల్లో పాల్గొనరాదని, పబ్లిక్ బాత్‌లు, పార్కులకు వెళ్లరాదని ఆంక్షలు విధించారు. అంతేకాకుండా, దగ్గరి బంధువైన పురుషుడు తోడు లేకుండా మహిళలు రవాణా సౌకర్యాలను వినియోగించుకోకూడదని స్పష్టం చేశారు. అంతెందుకు... మహిళలు నివసించే ప్రదేశాలను బయటి నుంచి (ముఖ్యంగా పురుషులు) చూసే అవకాశం ఉన్న కిటికీల నిర్మాణాన్ని కూడా నిషేధించారు. పురుషులు మహిళలను వారి ఇళ్లలో చూడటం 'అశ్లీల చర్యలకు' దారితీయవచ్చనేది వారి వాదనగా ఉంది. మహిళల బ్యూటీ సెలూన్లను కూడా మూసివేయించారు. ఈ ఆంక్షల పర్యవసానంగా దేశంలో లింగ ఆధారిత హింస, బాల్య వివాహాలు పెరిగినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. మహిళలపై పెరుగుతున్న ఈ ఆంక్షలపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి 2023లో ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిని త్వరితగతిన ఎత్తివేయాలని పిలుపునిచ్చింది.

**వ్యక్తిగత అంశాల్లోనూ జోక్యం**

ముస్లిం జనాభాను నియంత్రించడానికి ఇది పాశ్చాత్య దేశాల కుట్ర అని ఆరోపిస్తూ, దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో గర్భనిరోధక సాధనాల అమ్మకాలపై తాలిబన్లు నిషేధం విధించారు. మరోవైపు, పురుషులు తమ గడ్డాన్ని షేవ్ చేసుకోకూడదని, షరియా చట్టం ప్రకారం గడ్డం పెంచాలని ఆదేశించారు. గడ్డం లేని ప్రభుత్వ ఉద్యోగులను విధులకు హాజరుకాకుండా నిలిపివేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. మొత్తంగా, తాలిబన్లు తమదైన షరియా చట్ట వ్యాఖ్యానాల ఆధారంగా ఆఫ్ఘన్ సమాజంపై, ముఖ్యంగా మహిళలు, బాలికల స్వేచ్ఛపై తీవ్రమైన ఆంక్షలను విధిస్తూ, వారి జీవన విధానాన్ని కఠినతరం చేస్తున్నారు. ఈ పరిణామాలు దేశ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి.

# టిజిఐఐసి భూములను తాకట్టు పెట్టే కుట్ర

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్‌చేంజీలో కుద బెట్టి, రాష్ట్రాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని లక్ష 75 వేల ఎకరాల టిజిఐఐసి భూములను స్టాక్ ఎక్స్‌చేంజీలో తాకట్టు పెట్టడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఎంఎల్‌సి కవిత విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ అయిన టిజిఐఐసిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మారుస్తూ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రహస్య జిఒ విడుదల చేసిందన్నారు. టిజిఐఐసి హోదాను మార్చడం ద్వారా రూ.వేల కోట్ల అదనపు రుణాలు సేకరించాలన్నదే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఎజెండాగా ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంపద అయిన టిజిఐఐసి భూములను స్టాక్ ఎక్స్‌చేంజీలో తాకట్టు పెట్టి భారీ ఎత్తున అప్పులు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారాలు తెరిచిందని చెప్పారు. టిజిఐఐసి హోదాను మార్చిన విషయం ప్రజలను చెప్పకుండా ఎందుకు దాచి పెట్టారని నిలదీశారు.

రహస్యంగా, దొంగచాటు జిఒ జారీ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల సంపద అయిన భూములను స్టాక్ ఎక్స్‌చేంజీలో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని అడిగారు. రేపు స్టాక్ ఎక్స్‌చేంజీలో నష్టం జరిగితే తెలంగాణ భూముల భవితవ్యం ఏమిటని ఆందోళన వ్యక్తం చేశారు. టిజిఐఐసిని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**శ్వేతపత్రం విడుదల చేయాలి**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 16 నెలల పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రూ.1.80 లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చిందని కవిత వివరించారు. స్వల్ప వ్యవధిలో ఇంతటి భారీ అప్పులు తెచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయలేదని అన్నారు. గతంలో చేసిన అప్పులకు రూ.80 వేల కోట్లు మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి చెల్లించిందని చెప్పారు. మిగతా లక్ష కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి భారీ ఎత్తున కమీషన్లు తీసుకొని బడా కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నానని చెప్పారు. ఇది 20 శాతం కమీషన్ సర్కార్ అని విమర్శించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమీషన్ల రూపంలో రూ.20 వేల కోట్లకు పైగా సొమ్ము తన సొంత ఖజానాకు చేర్చుకున్నారని ఆరోపించారు.

తాను చెప్పేది అబద్ధమైతే అప్పులు, రుణాల తిరిగి చెల్లింపులు, ప్రభుత్వ వ్యయాలపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కేబినెట్ మంత్రికి చెందిన సొంత కాంట్రాక్టు సంస్థకు, మేఘా ఇంజనీరింగ్ కంపెనీకి బిల్లులు చెల్లించడం మినహా రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి అంటూ ఏమీ లేదన్నారు. సుమారు రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క మంచి పని కూడా చేయలేదన్నారు. కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాలను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్ల అప్పు తెచ్చారని, పెద్ద ఎత్తున చెట్లను నరికేసి ప్రకృతిని నాశనం చేయడానికి ప్రయత్నిస్తే ప్రపంచవ్యాప్తంగా పర్యావరణవేత్తలు ఆందోళన చేశారని గుర్తు చేశారు.

**నాపై కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు**

తాను పార్టీ బలోపేతం కోసమే పని చేస్తున్నానని, 47 నియోజకవర్గాల్లో పర్యటనలో వచ్చిన అభిప్రాయాలనే చెప్తున్నానని ఎంఎల్‌సి కవిత తెలిపారు. రా ష్ట్రంలో పరిస్థితుల ఆధారంగానే సామాజిక తెలంగాణ అంశాన్ని ప్ర స్తావించాను అని స్పష్టం చేశారు. పార్టీపై ప్రజల్లో రోజురోజుకూ నమ్మకం పెరుగుతోందని, ఈ సమయంలో దుష్ప్రచారం సరికాదని చెప్పారు. తనపై కొందరు పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని, సమయం వచ్చినపుడు అన్నీ బయటకు వస్తాయని అన్నారు.ఆర్నెళ్లు జైల్లో ఉన్నది సరిపోదా. ఇంకా కష్టపెడతారా..? అని ప్రశ్నించారు. తనను రెచ్చగొడితే స్పందిస్తానని పేర్కొన్నారు.

# నయామోసం.. ఏటీఎంల వద్ద కొత్త తరహా దోపిడీ

నగరంలో వివిధ బ్యాంకుల ఏటీఎంల వద్ద డబ్బులు డ్రా చేసే సమయంలో సరికొత్త మోసం వెలుగుచూస్తోంది. కస్టమర్లు డ్రా చేసే డబ్బు బయటకు రాకుండా ప్యానల్ యాక్సెస్‌లో ఇరుక్కునేలా టేప్ అంటించి.. కస్టమర్లు బయటకు వెళ్లాక నకిలీ కీస్‌తో యాక్సెస్ మిషన్ తెరిచి అందులోని డబ్బును దొంగ చోరీ చేసి ఉడాయించాడు. కస్టమర్లకు ఏటీఎం నుంచి లావాదేవీలు జరిగినట్లు మెసేజ్‌లు వచ్చినప్పటికీ వాళ్లు మాత్రం డబ్బులు తీసుకోలేదు. ఈ విషయంలో బ్యాంకులను సంప్రదిస్తే మీరు డబ్బులు తీసుకున్నారంటూ సమాధానం వస్తోంది. కానీ ఖాతాదారులకు ఏటీఎం నుంచి మాత్రం డబ్బులు రావడం లేదు. దీంట్లో ఏదో కిటుకు ఉందని గ్రహించిన కొందరు కస్టమర్లు అంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు బ్యాంక్ మేనేజర్ల దృష్టికి తీసుకెళ్లారు. ఏటీఎంల వద్ద ఉన్న సీసీ ఫుటేజ్ చూసిన బ్యాంక్ సిబ్బంది కస్టమర్లు చెబుతున్న సమయానికి అక్కడ ఏదో గందరగోళం జరిగినట్లుగా గ్రహించి పోలీసులకు సమాచారమిచ్చారు.

యూపీ, బీహార్, ముంబైకు చెందిన కొందరు యువకులు ఇటువంటి మోసాలకు పాల్పడుతున్నట్లుగా పోలీసులు గుర్తించారు. తిరుమలగిరిలో జరిగిన మోసంలో పట్టుబడ్డ యువకులు ముంబైలో ప్లాన్ చేసుకున్నట్లుగా పోలీసులు చెప్పారు. గతనెల 16న ఎస్ఆర్‌నగర్‌లోని ఓ బ్యాంక్ ఏటీఎంలో తాము డబ్బులు తీసుకోకుండానే డబ్బులు డ్రా చేసినట్లుగా మెసేజ్ రావడంతో



కస్టమర్లు అంబుడ్స్‌మెన్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై బ్యాంక్ డిప్యూటీ బ్రాంచ్‌హెడ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. డబ్బులు డ్రా చేసిన వ్యక్తి నగదు పంపిణీ స్లాట్‌లో టేప్ అంటించి డబ్బు బయటకు రాకుండా అడ్డుకున్నట్లు వెల్లడైంది. మారుతాళం చెవులతో ఏటీఎం ప్యానల్ యాక్సెస్‌ను తెరిచి అక్కడ చిక్కుకుని ఇరుక్కుపోయిన డబ్బును కాజేస్తున్నట్లుగా ఫుటేజ్‌లో పోలీసులు గుర్తించారు. 3న తిరుమలగిరి పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు మోసగాళ్లను అరెస్ట్ చేశారు.

# మూడు లక్షల కోట్ల పెట్టుబడులు.. లక్ష ఉద్యోగాలు

రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామన్నారు. 2025లో దావోస్‌లో తెలంగాణ రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని సీఎం చెప్పారు. దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందన్నారు. రాష్ట్రం పోలీసింగ్, శాంతిభద్రతలు, ద్రవ్యోల్బణ నిర్వహణ, ఉద్యోగ సృష్టి, పన్ను వసూళ్లలో నంబర్ వన్ గా ఉందని వెల్లడించారు. 66 లక్షల మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్ స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీలో ఏఐ నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందన్నారు.

**గవర్నర్‌తో రేవంత్ భేటీ..**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయ్యారు. ఇవాళ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో నెలకొన్న తాజా పరిస్థితులు, తెలంగాణలో భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూడా వీరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ పెండింగ్ పడుతూ వస్తున్న నేపథ్యంలో ఈ భేటీ రాజకీయంగానూ ఉత్కంఠగా మారింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

**ఛత్తీస్‌గఢ్:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు.

బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా దళాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో బీజాపూర్ అటవీ ప్రాంతంలో పోలీసులతోపాటు భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహించాయి. ఆ క్రమంలో భద్రతా దళాలు తారసపడడంతో.. మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. దీంతో భద్రతా దళాలు సైతం వెంటనే స్పందించి కాల్పులు ప్రారంభించాయి. దీంతో ఇరు వైపులా కొన్ని గంటల పాటు హోరా హోరీగా కాల్పులు జరిగాయి. అనంతరం మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. దాంతో భద్రతా దళాలు పరిసర ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టాయి. అందులోభాగంగా ఆ ప్రాంతంలో 20 మావోయిస్టుల మృతదేహాలను భద్రతా దళాలు కనుగోన్నాయి.అయితే పలువురు మావోయిస్టులు పారిపోయినట్లు భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ఆ క్రమంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని గడ్చిరోలి జిల్లాలో మవోయిస్టులకు చెందిన ఆయుధాలను పోలీసులు భారీగా స్వాధీనం చేసుకున్నారు.

ఇంకోవైపు ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్ కౌంటర్‌లో 20 మందికి పైగా మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే.

# అణుయుద్ధంతో జరిగే వినాశనాన్ని ఆపాను: ట్రంప్

ఎనిమిది గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.రెండు అణ్వాయుధ దేశాలైన భారత్-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధాన్ని నివారించింది తానే అని ట్రంప్ పేర్కొన్నారు. "అణుయుద్ధం జరిగి ఉంటే వినాశనం జరిగి ఉండేది.. లక్షల మంది ప్రాణాలు పోయేవి. యుద్ధ నివారణలో జెడి వాన్స్, రుబియో కృషి ప్రశంసనీయం. యుద్ధ నివారణలో వాణిజ్యాన్ని నేను వాడినట్టు ఎవరూ వాడలేదు. భారత్-పాక్ మధ్య యుద్ధ నివారణకు మధ్యవర్తిత్వం వహించా. భారత్, పాకిస్థాన్‌తో నిరంతరం సంప్రదింపులు జరిపాం. కాల్పుల విరమణకు బారత్, పాకిస్థాన్‌లను ఒప్పించాం. కాల్పు విరమణకు వాణిజన్యాన్నే ఆయుధంగా చేసుకున్నాం. కాల్పుల విరమణ జరగకపోతే వాణిజ్యం ఆపేస్తానని చెప్పా. నేను చెప్పగానే కాల్పుల విరమణకు భారత్, పాక్ అంగీకరించాయి. భారత్, పాక్ కాల్పుల విరమణ శాశ్వతం అవుతుందని ఆశిస్తున్నా. నా మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ విజ్ఞత ప్రదర్శించాయి" అని ట్రంప్ పేర్కొన్నారు.

# వడదెబ్బకు ధాన్యపు కుప్పలపైనే అన్నదాత మృతి.. ఇది ప్రభుత్వ హత్యే : కెటిఆర్

చివరికి పండిన పంటను కొనక వదిలేయడం వల్లే రైతన్న అనాథలా మారారని,ఇది కేవలం నిర్వాకం కాదు.. ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు.ఓవైపు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం అకాల వర్షాల్లో కండ్లముందే నాశనమవుతోందని, మరోవైపు మండుతున్న ఎండలను తట్టుకోలేక రైతులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ దయనీయ పరిస్థితులకు పూర్తి బాధ్యత దద్దమ్మ కాంగ్రెస్ సర్కారుదే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి పడిగాపులు పడుతున్నారని, కానీ పట్టించుకునే వాడు లేరని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా..? అనే సందేహం ప్రజల్లో పెరుగుతోందని వ్యాఖ్యానించారు. వడదెబ్బకు కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి బలైన గుగులోతు కిషన్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సిఎంకు సోయి ఉంటే, కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని, లేకపోతే రైతుల ఆగ్రహానికి ఈ కాంగ్రెస్ సర్కారు తట్టుకోలేని పరిస్థితికి చేరుకుంటుందని కెటిఆర్ హెచ్చరించారు.

# రాష్ట్రంలో 3 రోజుల పాటు వర్షాలు!

కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి.

**నేడు అండమాన్‌ను తాకనున్న నైరుతి రుతుపవనాలు**

ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణ కంటే నాలుగు రోజులు ముందుగానే కేరళ తీరాన్ని తాకనున్నాయని ఐఎండి పేర్కొంది. మే 13వ తేదీన అండమాన్ ప్రాంతాన్ని చేరుకుంటాయని, మే 27 నాటికి కేరళకు ప్రవేశించే అవకాశం ఉందని తెలిపింది. గత ఏడాది మే 31వ తేదీన రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయని ఐఎండి అంచనా వేసినా, ఒక రోజు ముందుగానే వచ్చాయి. ఈ సారి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు దేశ వ్యాప్తంగా సాధారణ వర్షపాతం కంటే సగటున 105 శాతం అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

కాగా, దేశాన్ని ప్రభావితం చేసే ఎల్‌నినో పరిస్థితులు తొలగిపోయాయని భారత వాతావరణ శాఖ తాజా ప్రకటన ప్రకారం తెలుస్తోంది. దీని ప్రభావంతో గత ఏడాది సీజన్ ఆలస్యంగా మెదలుకావడంతో పాటు సాధారణ రోజుల్లోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అయితే ఇప్పుడు వాతావరణ తారతమ్యం తగ్గిపోయినట్లు అధికారులు వెల్లడించారు.

ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని ఈశాన్య భాగంలో సముద్రపు ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణ కంటే ఎక్కువగా పెరిగే ఒక ప్రకృతితత్వం. ఇది ప్రపంచ వాతావరణ నమూనాలను ప్రభావితం చేసే శక్తివంతమైన ఘటన, దీని వల్ల ముఖ్యంగా భారత్‌లో, ఇతర ఆసియా దేశాల్లో వర్షాలపై ఉష్ణోగ్రతలపై ఎక్కువగా ప్రభావం చూపుతుందని ఐఎండి అధికారులు వెల్లడించారు.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

మంగళవారం 13 మే 2025

# సిపిఐ నూతన మండల కమిటీ.






**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే12** గన్నేరువరం మండల భారత కమ్యూనిస్ట్ పార్టీ నూతన కమిటీ నీ ఆదివారం రోజున జరిగిన సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటన లో విడుదల చేసారు. 19మంది తో కమిటీ నీ ప్రకటన విడుదల చేసారు. మండల కార్యదర్శి గా చొక్కాల శ్రీశైలం, సహాయ కార్యదర్శులు గా కూన మల్లయ్య, పిప్పల్ల కనుకయ్య కోశాధికారి గా, కోతి సంపత్ కార్యవర్గ సభ్యులు గా,బోయిని మల్లయ్య,అందె రాజయ్య,ఘర్షకుర్తి శ్రీనివాస్, బోయిని తిరుపతి,చెరుకు ఆంజనేయులు, గాజుల లక్ష్మన్, నాగయ్య , పరునంది బాబు కౌన్సిల్ సభ్యులు, ముల్కల పవన్, బొమ్మకంటి ఆంజనేయులు, మోలుగురి ఆంజనేయులు, బుర్ర శ్రీను, తాళ్లపెల్లి సంపత్, మడికే సంతోష్,దాసరి శ్రీను ఎన్నుకోవడం జరిగింది.

# గునుకుల కొండాపూర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు.



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ.మే 12** మండలంలోని గుణుకుల కొండాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర లో భాగంగా తొలి రోజు గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు ఇంటికొక బోనం చేసి డప్పు చప్పుల నడుమ మహిళలు బోనాల తో పోచమ్మ దేవాలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మంగళవారం ఎల్లమ్మ బోనాల జాతర నిర్వహించనున్నట్లు గౌడ సంఘం అధ్యక్షుడు నేలపట్ల రమేష్ గౌడ్, కోశాధికారి తాళ్లపల్లి పెద్దరాజయ్య గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తల,వ్యవసాయ అధికారుల క్షేత్ర ప్రదర్శన...




**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 12** గన్నేరువరం మండలంలోని కాసింపేట రైతు వేదికలో, శాస్త్రవేత్తల మరియు జిల్లా వ్యవసాయ అధికారి జై భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది.వ్యవసాయ పరిశోధన కేంద్రం కరీంనగర్ వారు భారతీయ మొక్కజొన్న పరిశోధన కేంద్రం లుధియానా వారి సహకారంతో కాసింపేట మరియు పారువెల్లా గ్రామాలలో 250 మంది రైతులకు మొక్కజొన్న విత్తనాలు మరియు గడ్డి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి జయ భాగ్యలక్ష్మి గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు, రైతులకు సిఫారసు చేసిన ఎరువులను మాత్రమే వాడాలని యూరియా వాడకం తగ్గించాలని రైతులకు సూచించారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం కరీంనగర్ అధిపతి ఉషా రాణి గారు మేలైన విత్తనాలు వాడాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి జై కిరణ్మయి గారు శాస్త్రవేత్తలు చెప్పిన సూచనలు పాటిస్తూ సిఫారసు చేసిన మేరకు మాత్రమే యూరియా వాడాలని భూసారాన్ని పెంచాలని కోరారు. డాక్టర్ డి శ్రావణి శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎన్ఎఫ్ఎస్ఎం కింద 500 మంది రైతులకు విత్తనాలు గడ్డి మందులు జిల్లాలో పంపిణీ చేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి అనుష మరియు 250 మంది రైతులు పాల్గొన్నారు.

# సలాం సైనిక మురళి నాయక్




**శేర్లింగంపల్లి. ఈరోజు తెలంగాణ. మే 12** ఇజ్జత్ నగర్ బస్తి యూత్ ఆధ్వర్యంలో మన భారతమాత ముద్దుబిడ్డ అమరుడు మురళి నాయక్. ఆత్మకు శాంతి కలగాలని. నింగి నేల ఉన్నంతవరకు నిన్ను మరవబోము సలాం సైనిక

# ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

### గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎరుపెక్కాలి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి




**చేవెళ్లే. ఈరోజు తెలంగాణ. మే 12**ఈరోజు చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ మహాసభ గ్రామ కార్యదర్శి పాపయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ కే రామస్వామి హాజరై మాట్లాడుతూ 6 గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రజాపాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను మర్చిపోయి ప్రజాపాలనను కొనసాగిస్తే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందని మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పింఛను 4000 వెంటనే ఇవ్వాలని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ఆటో కార్మికులను ఆదుకోవాలని కౌలు రైతులకు ఇస్తామన్నా డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎరుపెక్కి పోవాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజాసంఘాల నిర్మాణం చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి హింస జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు మీనాక్షి పాల్గొన్నారు అదేవిధంగా రామన్నగూడెం గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు గ్రామ కార్యదర్శిగా డి పాపయ్య సహాయ కార్యదర్శిగా కిష్టయ్య అన్వర్ కమిటీ సభ్యులుగా బాలయ్య రఫిక్ యూసుఫ్ నర్సింహులు తాజ్ అంజయ్య వడ్డే నర్సింలు వడ్ల నాగేష్ శ్యామలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు

# మురికివాడల్లో నివసిస్తున్న దళితులకు ఇందిరమ్మ ఇళ్లు, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించండి

### గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎరుపెక్కాలి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్లే. ఈరోజు తెలంగాణ. మే 12**ఈరోజు చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ మహాసభ గ్రామ కార్యదర్శి పాపయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ కే రామస్వామి హాజరై మాట్లాడుతూ 6 గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రజాపాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను మర్చిపోయి ప్రజాపాలనను కొనసాగిస్తే ఎలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందని మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పింఛను 4000 వెంటనే ఇవ్వాలని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ఆటో కార్మికులను ఆదుకోవాలని కౌలు రైతులకు ఇస్తామన్నా డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామ గ్రామాన ఎర్రజెండా ఎరుపెక్కి పోవాలని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజాసంఘాల నిర్మాణం చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి హింస జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు మీనాక్షి పాల్గొన్నారు అదేవిధంగా రామన్నగూడెం గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు గ్రామ కార్యదర్శిగా డి పాపయ్య సహాయ కార్యదర్శిగా కిష్టయ్య అన్వర్ కమిటీ సభ్యులుగా బాలయ్య రఫిక్ యూసుఫ్ నర్సింహులు తాజ్ అంజయ్య వడ్డే నర్సింలు వడ్ల నాగేష్ శ్యామలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రకటించారు

# రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయాలి సిపిఐ



**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. మే 12**రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహతో కలిసి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఈ రోజు సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. రైతు రుణమాఫీ 2లక్షల అమలులో పెండిరగ్‌లో ఉండటం వలన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు %-%వాటి పరిష్కారానికై చర్యలు చేపట్టుట గురించి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలుకు చర్యలు తీసుకోబడ్డాయి. అయితే ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ ప్రచారం చేయబడిరది. గతంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేపట్టి విడుతల వారిగా అమలు చేసినందు వలన రైతులపై వడ్డీ భారం పడిరది. ప్రస్తుతం ప్రభుత్వం విధించిన షరతుల ప్రకారం కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం వలన యజమాని, ఆయన భార్య, కుమారుడు, కోడలు కూడా పంట రుణం బ్యాంక్ నుండి తీసుకోబడిరది. అవి మొత్తం కల్పితే రెండు లక్షలకుపైబడి ఉంటాయి. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకున్నందున దాదాపు 40 శాతం పైబడి రైతులకు రుణమాఫీ కాలేదు.ఉదాహరణకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో 2 లక్షల రుణమాఫీకి అర్హులైనవారు 9588 ఉండగా అందులో 5864 మందికి రుణమాఫీ అయ్యింది. ఇంకా మిగిలిన రైతులు 3724 మందివి రుణమాఫీ పెండిరగ్‌లో ఉండటంతో రైతులు బ్యాంక్‌ల మరియు వ్యవసాయ అధికారి కార్యాలయాల చుట్టు తిరిగి విసిగి వేసారి పోతున్నారు. మరోవైపు ప్రభుత్వం నుండి 2 లక్షల వరకు ప్రభుత్వం అప్పును మాఫీ చేస్తుంది. మిగతాది మీరు బ్యాంక్‌కు చెల్లించడనే స్పష్టమైన హామీ ఉంటే సమస్య పరిష్కారమవుతుంది. మరికొందరు రైతులకు అసలు, వడ్డీ కలిపినందు వలన రెండులక్షలకు పైబడి బాకి ఉన్నట్లు చూపించడంతో వారికి కూడా మాఫీ కావడం లేదు. మరోవైపు జూన్‌లో కాపు లోన్‌లు రెన్యూవల్ చేసుకోకపోతే ప్రభుత్వ నిబంధనలు అనుసరించి వడ్డీ మాఫీ కాదు. రెనివల్ చేసుకుంటే రుణమాఫీ అయ్యే అవకాశముండదేమో అనే మీమాంసంలో రైతులు రెంటికి చెడ్డ రేవడి లాగా అంతర్మథనం పడుతున్నారు.కావున తమరు దీనిపై స్పష్టమైన విధానాన్ని అనగా పైన పేర్కొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపాల్సిందిగా తమరిని ప్రత్యేకంగా కోరుతున్నాను.

# తెలంగాణలో టెన్షన్ టెన్షన్.. బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ఇంటి వద్ద ఉద్రిక్తత



**హైదరాబాద్ మే 12 ఈరోజు తెలంగాణ న్యూస్ ప్రతినిధి,**దీంతో, కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈటల ఇంటి వద్ద పోలీసులు మోహరించి.. భారీగా బారికేడ్లు ఏర్పాటు చేశారు.వివరాల ప్రకారం.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై యూత్ కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌ను శాడిస్ట్ అంటూ ఈటల వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఈటల వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నేతలు ఈరోజు.. ఈటల ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేశారు. భారీగా సంఖ్యలో ఈటల ఇంటి వద్దకు చేరుకున్నారు. దీంతో, వారిని పోలీసులు అడ్డుకున్నారు. నిరసనకారులను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే భారీ సంఖ్యలో బీజేపీ, బీజేవైఎం శ్రేణులు ఈటల ఇంటికి చేరుకున్నాయి.అనంతరం, బీజేపీ ఎంపీ ఈటల.. మాట్లాడుతూ..'కలెక్టరేట్ల ముట్టడి, కార్యాలయాల ముట్టడి చూశాం.. ఇళ్లను ముట్టడిస్తారా?. కుటుంబాలు ఉంటాయి.. ఇళ్లను ముట్టడించడం పద్ధతి కాదు. అనుభవం ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేతలకు సోయి ఉంటే హైదరాబాద్‌లో ఎందుకు రియల్ ఎస్టేట్ పడిపోయిందో చూడాలి. పాలకుడు అనే వాడు ఏదైనా నిర్మించే ప్రయత్నం చేస్తారు.. డిస్ట్రక్షన్ చేస్తారా?. 50 ఏళ్లుగా మొదటిసారి చూస్తున్నాను. డిస్ట్రక్షన్ చేస్తున్న మొట్టమొదటి దుర్మార్గపు ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కేసులకు భయపడేది లేదు.. అధికారం లేనినాడే కొట్లాడిన పార్టీ బీజేపీ. ఎవరు మోసం చేసే వాళ్లు, ఎవరు సంస్కార హీనులో ప్రజలే చెబుతారు. కుక్కలా అరిస్తే ఏం వస్తుంది?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# భారత్-పాక్ వివాదంలో ట్రంప్ జోక్యంపై శరద్ పవార్ తీవ్ర అభ్యంతరం

భారత్, పాకిస్థాన్ మధ్య వివాదాల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం నెరపడాన్ని తాను ఎంతమాత్రం ఆమోదించడం లేదని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ చంద్ర పవార్ వర్గం) అధ్యక్షుడు, కేంద్ర మాజీ రక్షణ మంత్రి శరద్ పవార్ స్పష్టం చేశారు. సిమ్లా ఒప్పందం ప్రకారం, ఇరు దేశాల మధ్య వివాదాల్లో మూడో పక్షం జోక్యానికి తావులేదని ఆయన ఉద్ఘాటించారు.సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, "పాకిస్థాన్ నాటి అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో, భారత నాటి ప్రధాని ఇందిరా గాంధీ మధ్య సిమ్లా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మూడో పక్షం జోక్యాన్ని స్పష్టంగా తిరస్కరించింది. ఒప్పందం ప్రకారం, రెండు దేశాలు తమ సమస్యలను మూడో పక్షం మధ్యవర్తిత్వం లేకుండా పరిష్కరించుకోవాలి. అలాంటప్పుడు ఇతరులు ఎందుకు తలదూర్చాలి?" అని పవార్ ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షుడు భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ గురించి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఏకపక్షంగా ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. "ఒక అమెరికన్ నేత బహిరంగంగా ముందుకు వచ్చి ఇలాంటి ప్రకటన చేయడం ఇదే ప్రథమం. ఇది సరైన పద్ధతి కాదు" అని పవార్ అన్నారు. 'ఆపరేషన్ సిందూర్', తదనంతర పరిణామాల నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలన్న డిమాండ్ పై స్పందిస్తూ, "పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంపై మాకేమీ అభ్యంతరం లేదు. కానీ, ఈ తరుణంలో ప్రభుత్వం ఎంత వరకు సమాచారం బహిర్గతం చేస్తుందో చెప్పలేం. రక్షణకు సంబంధించిన అనేక కీలక వివరాలను పంచుకోలేరు, కాబట్టి వాటిని గోప్యంగా ఉంచాల్సి ఉంటుంది. ఒకవేళ సమావేశం ఏర్పాటు చేయాలనుకుంటే చేయవచ్చు. దానికి బదులుగా, అఖిలపక్ష నేతల సమావేశం ఏర్పాటు చేసి, సమాచారం పంచుకోవాలి. ప్రస్తుత పరిస్థితి (కాల్పుల విరమణ అనంతరం), భారత్ తీసుకున్న చర్యల గురించి వివరించడానికి రక్షణ శాఖ అధికారులను ఆహ్వానించాలి" అని పవార్ అభిప్రాయపడ్డారు.

ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాత్రి 8 గంటలకు జాతినుద్దేశించి ప్రసంగించనున్న విషయాన్ని విలేకరులకు గుర్తుచేస్తూ, "మీరు (పత్రికలు, మీడియా ప్రతినిధులు) వినండి, నేను కూడా వింటాను, ఆ తర్వాత మనం మాట్లాడుకుందాం. అయితే, అమెరికా జోక్యం గురించిన సమాచారం మాత్రం ఇవ్వాలి" అని పవార్ పేర్కొన్నారు.

కాల్పుల విరమణ ప్రకటన వెలువడిన అనంతరం తన స్పందనను తెలియజేస్తూ, భారత్ ఎన్నడూ ఉగ్రవాదాన్ని సమర్థించలేదని పవార్ పునరుద్ఘాటించారు. "ఆపరేషన్ సిందూర్ ద్వారా, భారత్ ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే కఠినమైన, కచ్చితమైన చర్యలు తీసుకుంది. పాకిస్థాన్ సైనిక స్థావరాలపై గానీ, పౌరులపై గానీ దాడి చేయాలనే ఉద్దేశం లేదు. దేశ భద్రతకు ఈ సైనిక చర్య తప్పనిసరి అయింది" అని పవార్ వివరించారు.

# పిల్లలతో ప్రయాణమా..?

ప్రయాణమంటేనే సహజంగా అలసట, ఒత్తిడి ఉంటాయి. అసౌకర్యం కూడా ఉండే తీరుతాయి. మరి అలాంటి ప్రయాణంలో పెద్దలే మంచాన పడతారు. ఆ ప్రయాణాన్ని చిన్న పిల్లలతో చేయాల్సి వస్తే చాలా జాగ్రత్తలు అవసరం. మాట వింటూ, చెప్తే అర్థం చేసుకునే పిల్లలైతే చెప్పినట్టు వింటారు. పిల్లలతో అనవసరమైన ఒత్తిడి ఎందుకు అనుకుని ఇష్టమైన ప్రదేశాలకు ప్రయాణాన్ని మానుకుంటే జీవితంలో ఎంతో కోల్పోయినట్లే. పిల్లలు మారాం చేస్తారని, రోగాలబారిన పడతారని వెనకడుగు వేస్తే అంతే సంగతులు. వారు ప్రయాణంలో తోడుంటే నవ్వులతో పాటు ఆనందాల జ్ఞాపకాలను కూడా మూటగట్టుకోవచ్చు. కాబట్టి వారితో ప్రయాణం మానేయాలన్న ఆలోచన రానివ్వకపోవడం మంచింది. అలాగని వారితో ప్రయాణం చేయడం అంత సులభం కూడాకాదు. అటువంటి సందరాలేలో ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.



**కెమెరా ఇవ్వండి :**

ఊహ తెలిసిన పిల్లలైతే సమాజం మీద, ప్రయాణం మీద ఎంతోకొంత అవగాహన ఉంటుంది. అలాంటప్పుడు ఈ చిట్కా బాగా పని చేస్తుంది. పిల్లలకు కెమెరాలు ఇవ్వడానికి ప్రయత్నించండి. చుట్టుపక్కలనున్న ప్రదేశాల్లో వారికి నచ్చినవి అందులో బంధించమని వారిని ప్రోత్సహించండి. వారిని ఆకర్షించే వస్తువులపై మీరు ఓ కన్నేయండి. వాళ్ళ ఎత్తుల్లోంచి, వారిని ఆకర్షించే ఫొటోలు చూసిన తరువాత మీరు ఆశ్చర్యపోవచ్చు కూడా. జంతువులు, చెట్లు, రోడ్లు, ప్రకృతి వంటివి వాటిని వాళ్ల చూపు ద్వారా ఎలా ఉందో గమనించి వీలైతే సలహాలు, సూచనలు ఇవ్వండి. అవెలా ఉన్నాయో చెప్పి వారిని ప్రోత్సహించండి.

**అసౌకర్యం అనిపించినా**

పిల్లలతో ప్రయాణమంటే చాలా ఓపిక, సహనం అవసరం. పిల్లలను కొత్త ప్రదేశాలకు తీసుకెళ్తే అక్కడ వారిని ఆకర్షించేవి చాలా ఉంటాయి. వాళ్లకు ఏదైనా నచ్చితే అంత తొందరగా విడిచిపెట్టరు. ఎయిర్‌పోర్ట్, బస్టాండులు, రైల్వే స్టేషన్లలో పిల్లలను ఆకర్షించేందుకు మరింత అందంగా ముస్తాబు చేసి పెడతారు. పర్యాటక ప్రదేశాల్లో అయితే చెప్పనక్కర్లేదు. అలాంటప్పుడు వాళ్లపై అరవకుండా అర్థమయ్యేలా వివరించాలి. ఆయా ప్రాంతాల్లో ఏదైనా నచ్చినట్లు అనిపిస్తే అక్కడ కాసేపు ఉండగలగాలి. పిల్లలు నచ్చిన వాటితో సమయాన్ని గడుపుతున్నప్పుడు మీరు వారిని ఇబ్బంది పెట్టడం సరికాదు. మీకు కొంత అసౌకర్యంగా అనిపించినా, వారు నచ్చినట్టు ఉండేలా మీరు చేయగలగాలి.

**వాతావరణ మార్పులు**

ఒక్కో జిల్లాకు ఒక్కో వాతావరణం ఉంటుంది. అలాంటిది రాష్ట్రాలు, బార్డర్లు దాటి పోతే అక్కడ ఎలాంటి వాతావరణం ఉంటుందో ముందే ఊహించలేం. అందుకే వాతావరణ మార్పులకు సిద్ధంగా ఉండాలి. వాతావరణ మార్పులు పిల్లల ఆరోగ్యంపై కచ్చితంగా పడతాయి. అందుకే, పిల్లల ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దాంతో, మీ పిల్లలు కొత్త ప్రదేశంలో కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటారు. పిల్లలకు వేసే దుస్తుల విషయంలో అశ్రద్ధ వహించడం మంచిది కాదు.



**మెడిసిన్స్ మర్చిపోవద్దు**

ప్రయాణంలో మీ పిల్లల ప్రవర్తనలో ఏ మాత్రం మార్పు వచ్చినా జాగ్రత్త పడాలి. సరిగ్గా తినకపోయినా, సాధారణంగా ఉండకపోయినా, ఎందుకు అలా ఉంటున్నారో తెలుసుకోండి. వీలైతే ప్రయాణానికి ముందు పిల్లల డాక్టర్‌ని సంప్రదించి మందులు తీసుకెళ్లండి. ఎందుకైనా మంచిది, మీతో పాటు ఫస్ట్ ఎయిడ్ సామాగ్రి పట్టుకెళ్ళడం మర్చిపోకండి.

**మొబైల్ యాప్‌లు**

ప్రయాణంలో యాప్‌లు చాలా అవసరం అవుతాయి. లొకేషన్ దగ్గర్నుంచి,ఫుడ్ వరకు అన్ని ఏర్పాట్లు, వసతులు యాప్‌లలో దొరుకుతున్నాయి. పిల్లల కోసం ప్రత్యేకించి బొమ్మలు తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ మీ పిల్లలు మిమ్మల్ని అసౌకర్యానికి గురి చేస్తుంటే గేమ్ యాప్ ఓపెన్ చేసి వారి చేతికి మొబైల్ ఇచ్చేయండి. పిల్లలు రంగులు వేసే పుస్తకాలను కూడా మీరు పట్టుకెళ్ళవచ్చు.

# సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రకృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.



# నూటొక్క సొరంగాల అద్భుతం


ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రకృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛ్ఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

**చేరుకునేదిలా..**

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.

# పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రకృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రకృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటీ, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.



**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రకృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హోటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.


**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.


ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..



# మీ థైరాయిడ్ పనితీరును మెరుగు పరచడానికి 3 యోగా ఆసనాలు

ఆరోగ్యకరమైన జీవనశైలి థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడానికి మీకు సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథిని ఉత్తేజపరిచేందుకు మరియు మీ జీవక్రియను పెంచడానికి ఈ యోగా ఆసనాలను మీ దినచర్యలో చేర్చడానికి ప్రయత్నించండి. దాదాపు ప్రతి మూడవ భారతీయుడు ఏదో ఒక రకమైన థైరాయిడ్ రుగ్మతతో బాధపడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. బరువు పెరగడానికి మరియు హార్మోన్ల అసమతుల్యతకు థైరాయిడ్ సమస్యలు ప్రధాన కారణాలలో ఒకటి. ఈ పరిస్థితి పురుషులతో పోలిస్తే మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఇందులో మంచి పోషణ, క్రమమైన వ్యాయామం, థైరాయిడ్ వ్యాధితో బాగా జీవించడంలో మీకు సహాయపడుతుంది. వాస్తవానికి, మీ దినచర్యకు యోగా జోడించడం మీ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో మరియు మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రధానంగా రెండు రకాల థైరాయిడ్ రుగ్మతలు ఉన్నాయి - హైపోథైరాయిడిజం (తగినంత థైరాయిడ్ హార్మోన్లు లేకపోవడం) మరియు హైపర్ థైరాయిడిజం (అధిక థైరాయిడ్ హార్మోన్లు కలిగి ఉండటం). ప్రధాన కారణాలలో ఒకటి మన దైనందిన జీవితంలో ఒత్తిడి. థైరాయిడ్ గ్రంథి మీ శరీరంలోని దాదాపు అన్ని జీవక్రియ ప్రక్రియలను ప్రభావితం చేసే హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. అత్యంత సాధారణ థైరాయిడ్ సమస్యలు థైరాయిడ్ హార్మోన్ల అసాధారణ ఉత్పత్తిని కలిగి ఉంటాయి. థైరాయిడ్ రుగ్మతలు నిరపాయమైన గోయిటర్ (విస్తరించిన గ్రంథి) నుండి ప్రాణాంతక క్యాన్సర్‌కు చికిత్స అవసరం లేదు. థైరాయిడ్ రుగ్మతల లక్షణాలు రాత్రి 8 నుండి 10 గంటలు నిద్రపోయాక లేదా రోజూ ఒక ఎన్ఎపి తీసుకోవలసిన అవసరం వచ్చిన తరువాత అలసట బరువు పెరగడం లేదా బరువు తగ్గలేకపోవడం మూడ్ స్వింగ్స్, ఆందోళన లేదా నిరాశ హార్మోన్ల అసమతుల్యత - పిఎంఎస్, క్రమరహిత కాలాలు, వంధ్యత్వం తక్కువ సెక్స్ డ్రైవ్ కండరాల నొప్పి, కీళ్ల నొప్పులు, కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ లేదా స్నాయువు చల్లని చేతులు మరియు కాళ్ళు పొడి లేదా పగుళ్లు చర్మం, పెళుసైన గోర్లు మరియు అధిక జుట్టు రాలడం మలబద్ధకం పేలవమైన ఏకాగ్రత లేదా జ్ఞాపకశక్తి తక్కువ మెడ వాపు, గురక లేదా గొంతు వాయిస్ థైరాయిడ్ రుగ్మతలకు కారణాలు మీ రక్తంలో థైరాయిడ్ హార్మోన్ల స్థాయిలను పరీక్షించడం ద్వారా హైపర్ థైరాయిడిజం మరియు హైపోథైరాయిడిజం నిర్ధారణ అవుతుంది. థైరాయిడ్ ద్వారా స్రవించే హార్మోన్లను కొలుస్తారు, అలాగే థైరాయిడ్-స్టిమ్యులేటింగ్ హార్మోన్ (టిఎస్హెచ్), పిట్యూటరీ గ్రంథి విడుదల చేసే రసాయనం, థైరాయిడ్‌లో హార్మోన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. హ్యాపర్ థ్కెరాయిడిజం అన్ని రకాల హైపర్ థైరాయిడిజం థైరాయిడ్ హార్మోన్ల అధిక ఉత్పత్తి కారణంగా ఉంది, అయినప్పటికీ ఈ పరిస్థితికి అనేక కారణాలు ఉన్నాయి: టాక్సిక్ అడెనోమాస్ సబ్-అక్యూట్ థైరాయిడిటిస్ అధిక అయోడిన్ వినియోగం హ్యాపోథ్కెరాయిడిజం హైపోథైరాయిడిజం యొక్క కారణాలు: హషిమోటో యొక్క థైరాయిడిటిస్ థైరాయిడ్ గ్రంథిని తొలగించడం అయోడైడ్ అధిక మొత్తంలో బహిర్గతం లిథియం ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, హైపోథైరాయిడిజం మైక్సెడెమా కోమాకు కారణమవుతుంది, ఇది అరుదైన కానీ ప్రాణాంతక స్థితి, దీనికి తక్షణ హార్మోన్ చికిత్స అవసరం. థైరాయిడ్ రుగ్మతలకు యోగా థెరపీ మీ థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే కొన్ని యోగాసనాలు క్రింద ఉన్నాయి. ప్రతి భంగిమ / ఆసనాన్ని 10 సెకన్ల పాటు ప్రాక్టీస్ చేయండి మరియు 5 సెట్లను పునరావృతం చేయండి. ఉష్ట్రసనా థైరాయిడ్ రుగ్మతలకు ఉష్ట్రసనా భంగిమ యొక్క నిర్మాణం: యోగా చాప మీద మోకాలి మరియు పండ్లు మీద చేతులు ఉంచండి. అదే సమయంలో, చేతులు నిటారుగా ఉండే వరకు మీ వెనుకభాగాన్ని వంపు మరియు అరచేతులను మీ కాళ్ళపైకి జారండి. మీ మెడను వక్రీకరించవద్దు లేదా వంచుకోవద్దు కానీ తటస్థ స్థితిలో ఉంచండి. ఈ భంగిమలో కొన్ని శ్వాసల కోసం ఉండండి. ఊపిరి పీల్చుకోండి మరియు నెమ్మదిగా ప్రారంభ భంగిమకు తిరిగి రండి. మీ చేతులను ఉపసంహరించుకోండి మరియు మీరు నిటారుగా ఉన్నప్పుడు వాటిని మీ తుంటికి తీసుకురండి. లాభాలు ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరం ముందు భాగంలో విస్తరించి తెరుస్తుంది. ఇది వెనుక మరియు భుజాలను కూడా బలపరుస్తుంది. ఇది తక్కువ వెన్నునొప్పి శరీరాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది వెన్నెముక యొక్క వశ్యతను మెరుగుపరుస్తుంది మరియు భంగిమను కూడా మెరుగుపరుస్తుంది. ఇది రుతు అసౌకర్యాన్ని అధిగమించడానికి సహాయపడుతుంది. హలాసనా థైరాయిడ్ వ్యాధికి హలాసనా భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోండి. మీ అరచేతులను మీ శరీరం పక్కన నేలపై ఉంచండి. మీ ఉదర కండరాలను ఉపయోగించి, మీ కాళ్ళను 90 డిగ్రీల పైకి ఎత్తండి. మీ అరచేతులను నేలమీద గట్టిగా నొక్కండి మరియు మీ కాళ్ళు మీ తల వెనుకకు పడటానికి అనుమతించండి. మీ కాలి వెనుక అంతస్తును తాకేలా చేయడానికి మీ మధ్య మరియు దిగువ వెనుకభాగాన్ని నేల నుండి ఎత్తడానికి అనుమతించండి. అరచేతులు నేలపై చదునుగా ఉంటాయి, కాని ఒకరు మోచేయి వద్ద చేతులు వంచి, అరచేతులతో వెనుకకు మద్దతు ఇస్తారు. ఆసనాన్ని కొద్దిసేపు చేయండి. లాభాలు ఇది మలబద్ధకం మరియు కడుపు రుగ్మతలను తొలగిస్తుంది. శరీర కొవ్వును తగ్గించడానికి హలసానా సహాయపడుతుంది. థైరాయిడ్, కిడ్నీ, ప్లీహము మరియు ప్యాంక్రియాస్ వంటి అవయవాలు ప్రేరేపించబడతాయి. ఇది అధిక రక్తపోటును సాధారణీకరిస్తుంది. రుతు రుగ్మతలతో బాధపడుతున్న మహిళలకు ఇది సహాయపడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది, అందువల్ల ఈ భంగిమను క్రమం తప్పకుండా అభ్యసిస్తున్న విద్యార్థి తన విద్యా పనితీరులో ఎంతో ప్రయోజనం పొందుతాడు. రివర్స్ రక్త ప్రవాహం చర్మాన్ని పోషకంగా మరియు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. కండరాల ఫైబర్స్ మరియు గర్భాశయ వెన్నుపూస, థొరాసిక్ వెన్నుపూస మరియు వెనుక భాగంలో కటి వెన్నుపూస బలోపేతం అవుతాయి. ఇది మీ వెనుకభాగాన్ని సరళంగా మరియు బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. సలహా : లుంబగో, మెడ నొప్పి, స్పాండిలైటిస్ మరియు అధిక రక్తపోటు ఉన్నవారు ఈ భంగిమను పాటించకూడదు. సర్వంగాసన థైరాయిడ్ సమస్యలను నయం చేయడానికి సర్వంగాసన భంగిమ యొక్క నిర్మాణం: మీ వెనుకభాగంలో పడుకోవడం ద్వారా ప్రారంభించండి. మీ చేతులు మీ శరీరం పక్కన ఉంచండి. మీ కాళ్ళను నేల నుండి శాంతముగా ఎత్తండి మరియు ఆకాశానికి ఎదురుగా ఉన్న అడుగులతో నేలకి లంబంగా ఉంచండి. నెమ్మదిగా మీ కటిని ఎత్తండి మరియు నేల నుండి వెనుకకు. మీ ముంజేతులను నేల నుండి తీసుకురండి మరియు మద్దతు కోసం మీ అరచేతులను మీ వెనుక భాగంలో ఉంచండి. మీ భుజం, మొండెం, కటి, కాళ్ళు మరియు కాళ్ళ మధ్య సరళ రేఖను సాధించడానికి ప్రయత్నించండి. మీ గడ్డం మీ ఛాతీతో తాకడానికి ప్రయత్నించండి మరియు మీ చూపులను మీ పాదాలపై కేంద్రీకరించండి. లాభాలు సర్వంగాసన సిర్సాసన యొక్క అనేక ప్రయోజనాలను అందిస్తుంది మరియు ప్రదర్శించడం సులభం. స్టేజ్ 1 మరియు స్టేజ్ 2 థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారికి ఈ ఆసనం మంచిది. ఇది కోర్ బలాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది సమతుల్య భావాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రివర్స్ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది, తద్వారా ముఖానికి మెరుగైన రక్త సరఫరా మరియు చర్మాన్ని పోషించడం మరియు శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. ఇది మెడ, భుజం మరియు వెనుకకు బలం మరియు వశ్యతను ఇస్తుంది. సలహా : మణికట్టు, మెడ లేదా భుజం సమస్య ఉన్న అభ్యాసకులు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. మహిళలు రుతుస్రావం లేదా గర్భధారణ సమయంలో ఈ ఆసనం చేయకుండా ఉండాలి. విస్తరించిన థైరాయిడ్, కాలేయం లేదా ప్లీహము, గర్భాశయ స్పాండిలైటిస్, స్లిప్డ్ డిస్క్ మరియు అధిక రక్తపోటు లేదా ఇతర గుండె జబ్బులతో బాధపడుతున్న ప్రాక్టీషనర్లు ఈ ఆసనాన్ని చేయకుండా ఉండాలి. వివిధ సాగతీత, మెలితిప్పిన మరియు కుదించే యోగా ఆసనాలు థైరాయిడ్ గ్రంధిని ఉత్తేజపరుస్తాయి మరియు ఆరోగ్యకరమైన జీవక్రియను అభివృద్ధి చేసే థైరాక్సిన్ను విడుదల చేయమని శరీరానికి చెబుతాయి. యోగా ఆసనాలు మంచి ఆరోగ్యం కోసం తక్కువ వ్యాయామం. అయితే, మీరు ఏదైనా యోగా కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు వైద్యుడిని సంప్రదించాలి.





# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.
2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.
4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.
5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.
6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.
7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే కలిగే లాభాలివే..!



చాయ్ ప్రియులు సాధారణంగా రోజుకు 5 కప్పుల కన్నా ఎక్కువగానే చాయ్ తాగుతుంటారు. అయితే చాయ్ తాగినప్పుడల్లా అందులో ఉండే చక్కెర శరీరంలోకి వెళ్లి అధికంగా క్యాలరీలు చేరేలా చేస్తుంది. దీంతో బరువు అధికంగా పెరుగుతారు. అయితే టీలో చక్కెరకు బదులుగా బెల్లంను చేర్చుకుంటే అధిక బరువు ముప్పు నుంచి తప్పించుకోవడంతోపాటు పలు ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం. మలబద్ధకంతో బాధపడేవారికి బెల్లం ఎంతో మేలు చేస్తుంది. టీలో బెల్లంను చేర్చడం వల్ల జీర్ణ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. జీర్ణ ప్రక్రియ వేగంగా జరుగుతుంది. బెల్లంలో ఉండే ఐరన్‌తో రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. దీంతోపాటు శరీరంలోని అవయవాలకు రక్త సరఫరా పెరుగుతుంది. టీలో బెల్లంతోపాటు కొద్దిగా అల్లంను కూడా చేర్చుకుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు, అలర్జీలు తగ్గుతాయి. బెల్లంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్ చేసే నష్టాన్ని తగ్గిస్తాయి.

# వర్షాకాలంలో మొక్కజొన్నతో ఆరోగ్యానికి మేలు

ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. వర్షాకాలంలో వేడివేడిగా మొక్కజొన్నను (%ఎఘ్శ్రీష్ట్రఎ ాఋఘషెన%) ఎంజాయ్ చేయడం ఎవరికి మాత్రం ఇష్టముండదో చెప్పండి..రెయినీ సీజన్‌లో అన్ని వయసుల వారు అమితంగా ఇష్టపడే పాపులర్ స్ట్రీట్‌ఫుడ్ మొక్కజొన్న అనే అందరూ చెప్పేస్తారు. కార్న్‌ను ఉడకబెట్టి లేదా మంటపై వేడి చేసి తినడం ఈ సీజన్‌లో అన్ని చోట్లా చూస్తుంటాం. %వర్షాకాలంలో ఎంతో టేస్టీగా ఉండటమే కాదు మొక్కజొన్నలో అత్యవసర పోషకాలు మెండుగా ఉన్నాయన్నది నిపుణుల మాట. వర్షాకాలంలోనే పండించే మొక్కజొన్న స్థానికంగా లభ్యమవడం ఈ సీజన్‌లో శరీరాన్ని వేడిగా ఉంచడంలో కూడా తోడ్పడుతుంది. మొక్కజొన్నను ప్రిపేర్ చేయడం కూడా ఎంతో ఈజీ. ఈ టేస్టీ డిష్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ, మెగ్నీషియం వంటి అత్యవసర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తక్కువ కొవ్వు ఉండటంతో పాటు కడుపు నిండిన భావన కలిగించే కార్న్ అన్నింటికంటే మెరుగైన స్నాక్‌గా ఈ సీజన్‌లో ఎంపిక చేసుకోవచ్చు.




# యాలకులతో ఎన్ని లాభాలో..!



హైదరాబాద్ :యాలకులు మన ఆహారానికి మంచి సువాసన అందించడంతో పాటు.. జీర్ణ శక్తి పెంచేందుకు సహాయపడతాయి. సహజంగా శరీరానికి చలువ చేసే గుణం వీటికి ఉంటుంది. అందుకనే.. మసాల దినులతో పాటు వీటిని రకరకాల వంటల్లో ఉపయోగిస్తారు. సేమియా, పరమాన్నం లాంటి వాటిల్లో కూడా యాలకుల పొడి వేస్తుండటం అనాదిగా వస్తుంది. అయితే యాలకులతో ఎన్నోఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవి... -యాలకుల గింజలలో టర్పనైన్, లిమొనెన్, టెర్పినోల్ లాంటి రసాయనాలు ఉంటాయి. వీటిని సంప్రదాయ వైద్యంలో అనేక రుగ్మతలకు మందుగా వాడతారు. -అజీర్తి, మలబద్దకం, అల్సర్, ఆస్థమా, జలుబు, సైనస్ మొదలైన వ్యాధుల్లోను, తలనొప్పిలతో పాటు నోటి దుర్వాసన మొదలైన వాటి చికిత్సలో యాలకుడ పొడిని వాడతారు.ఈ మధ్య కాలంలో చాలా మంది హార్మోనల్ ఇంబ్యాలెన్స్, ఆకలి కాకపోవడం, అధికంగా దాహం వేయడం లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీటన్నింటికి ఇలాచీ టీ తో చెక్ పెట్టొచ్చుట. అదెలాగో చూద్దాం.. చాలా మందిలో హార్మోన్ల అసమతుల్యత ఉంటుంది. జన్యుపరమైన కారణాలు లేక ఒత్తిడి లాంటి ఇతర కారణాల వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. అలసట, ఆందోళన, సంతానలేమి, అధిక బరువు లాంటివి హార్మోనల్ ఇంబ్యాలెన్స్ లక్షణాలు. వీటన్నింటినీ దూరం చేసేందుకు ఇలాచీ టీ బాగా ఉపయోగపడుతుంది.

ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..

మంగళవారం 13 మే 2025

# ఆపరేషన్ సిందూర్‌తో 3 రోజుల్లో పాక్ ఎంత నష్టపోయిందో తెలుసా..?



భారతదేశం చేసిన దాడులు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలకు మాత్రమే కాకుండా ఇతర వాటికి కూడా నష్టం కలిగించాయిబీ ఇందులో ముజఫరాబాద్‌లోని మదర్సా మరియు మసీదు ఉన్నాయి. దెబ్బతిన్న పౌర ఆస్తులకు మరమ్మతులు మరియు పరిహారం కోసం పాకిస్తాన్ ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీని కారణంగా పాకిస్తాన్..%'ఆపరేషన్ సిందూర్' తర్వాత భారతదేశం –పాకిస్తాన్ మధ్య కొనసాగుతున్న సైనిక వివాదం ముగిసింది. శనివారం సాయంత్రం 5 గంటల నుండి రెండు దేశాల మధ్య కాల్పులు లేదా డ్రోన్ దాడి జరగలేదు. రెండు దేశాల సైన్యాలు కూడా ఇలాంటి వాదనలే చేశాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ ఎదుర్కొన్న నష్టాల గురించి మాట్లాడుకుంటే అవి చిన్నవి కావు. పేద పాకిస్తాన్ షేర్ మార్కెట్‌లోనే రూ. 80 వేల కోట్లకు పైగా నష్టపోయింది. ఇతర నష్టం గురించి ఇంకా ఎటువంటి సమాచారం వెల్లడి కాలేదు. పాకిస్తాన్ కు చెందిన ఎన్ని విమానాలు, డ్రోన్లు ధ్వంసం అయ్యాయి? అలాగే పాకిస్తాన్ మౌలిక సదుపాయాలకు ఎంత నష్టం వాటిల్లింది? వైమానిక దళం, విమానాశ్రయాలను మూసివేసిన తర్వాత పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ఎంత నష్టపోయింది? ఒక అంచనా ప్రకారం, పాకిస్తాన్ వీటన్నిటిలో అనేక బిలియన్ డాలర్ల నష్టం జరిగి ఉండవచ్చు. కానీ ఇది ఇంకా నిర్ధారించబడలేదు. కానీ స్టాక్ మార్కెట్ నష్టాల గణాంకాల నుండి మనం అంచనా వేస్తే, పాకిస్తాన్‌కు పెద్దగా నష్టం జరగలేదు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో తెలుసుకుందాం.ముందుగా పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ గురించి మాట్లాడుకుంటే, ఆపరేషన్ సిందూర్ తర్వాత, కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ మూడు రోజులు తెరిచి ఉంది. అలాగే ఈ మూడు రోజులలో %ఖూజు% రెండు రోజులు భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. చివరి ట్రేడింగ్ రోజు అయిన మే 9న %×వీఖీ% బెయిలౌట్ ప్యాకేజీ పొందే అవకాశం ఉన్నందున స్టాక్ మార్కెట్లో స్వల్ప పెరుగుదల కనిపించింది. ఆ తర్వాత కూడా ఈ మూడు రోజుల్లో మొత్తం మార్కెట్ దాదాపు 6,400 పాయింట్లు పడిపోయింది. ఇక గణాంకాలను పరిశీలిస్తే, మే 6న పాకిస్తాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ 113,568.51 పాయింట్ల వద్ద ముగిసింది. అదే రోజు అర్ధరాత్రి భారతదేశం వైపు నుండి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. మరుసటి రోజు మే 7న కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ 3,559.48 పాయింట్లు తగ్గి 110,009.03 పాయింట్ల వద్ద ముగిసింది.

ఆ తర్వాత మే 8న రెండు దేశాల మధ్య ఘర్షణ పెరిగి కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్‌పై ఒత్తిడి పెరిగింది. దీని కారణంగా మే 8న 6,482.21 పాయింట్లు పతనం అయింది. మే 8న పతనం చాలా తీవ్రంగా ఉండటంతో మార్కెట్లో ట్రేడింగ్‌ను కొంతకాలం నిలిపివేయాల్సి వచ్చింది. అటువంటి పరిస్థితిలో కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ రెండు రోజుల్లో 10,041.69 పాయింట్ల నష్టాన్ని చవిచూసింది. మే 9న పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ పెరుగుదలను చూసి 3,647.82 పాయింట్ల లాభంతో 107,174.64 పాయింట్ల వద్ద ముగిసింది. పాకిస్తాన్ మార్కెట్ మూడు రోజుల్లో మొత్తం 6,393.87 పాయింట్ల నష్టాన్ని చవిచూసింది. పాకిస్తాన్ స్టాక్ మార్కెట్లో జరిగిన ఈ భారీ నష్టం కారణంగా అక్కడి పెట్టుబడిదారులు కూడా భారీ నష్టాలను చవిచూశారు. ఈ నష్టం రూ.80 వేల కోట్లకు పైగా ఉంటుందని చెబుతున్నారు. కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ వాల్యుయేషన్ ప్రకారం ఇది చాలా ఎక్కువ. మే 6న %ఖూజు% ముగిసినప్పుడు దాని విలువ %వి%50.67 బిలియన్లు. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైంది. మే 9న స్టాక్ మార్కెట్ ముగిసిన తర్వాత %ఖూజు% 100 విలువ %వి%47.82 బిలియన్లకు పడిపోయింది. దీని అర్థం పెట్టుబడిదారులు మూడు రోజుల్లో 2.85 బిలియన్లను కోల్పోయారు. పాకిస్తానీ రూపాయలలో లెక్కిస్తే అది 80 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంటుంది.ప్రత్యేకత ఏమిటంటే ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్ స్టాక్ మార్కెట్‌కు కలిగించిన నష్టం అంత పెద్దది. పాకిస్తాన్ నుండి పొందాల్సిన డబ్బు మొత్తానికి కూడా ఆమోదం లభించలేదు. పాకిస్తాన్‌కు 2.1 బిలియన్ డాలర్లను బెయిలౌట్ ప్యాకేజీగా ఇస్తున్నట్లు ప్రకటించింది. దీనిలో ఒక బిలియన్ డాలర్లు వెంటనే ఇవ్వబడతాయి. అదే సమయంలో, పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ విలువ 2.85 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ఇది %×వీఖీ% పెకెల్ కంటే అనేక మిలియన్ డాలర్లు ఎక్కువ. అటువంటి పరిస్థితిలో కరాచీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆపరేషన్ సిందూర్ పాకిస్తాన్, అమెరికా %×వీఖీ% ని వేడుకుంటున్న % ప్యాకేజీ కంటే ఎక్కువ నష్టాన్ని కలిగించిందని మీరు ఊహించవచ్చు.భారతదేశం చేసిన దాడులు పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలకు మాత్రమే కాకుండా ఇతర వాటికి కూడా నష్టం కలిగించాయిబీ ఇందులో ముజఫరాబాద్‌లోని మదర్సా మరియు మసీదు ఉన్నాయి. దెబ్బతిన్న పౌర ఆస్తులకు మరమ్మతులు మరియు పరిహారం కోసం పాకిస్తాన్ ప్రభుత్వం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీని కారణంగా పాకిస్తాన్ ఖజానా మరియు దాని ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి ఉంటుంది. పాకిస్తాన్ తన సైన్యాన్ని హై అలర్ట్‌లో ఉంచి, తన సొంత పరిమిత ప్రతీకార చర్యతో స్పందించింది. ఫైటర్ స్క్వాడ్రన్లు, వైమానిక రక్షణ విభాగాలను సమీకరించడం మరియు సరిహద్దుకు దళాలను రవాణా చేయడం వంటి ఖర్చులు భారీగా ఉంటాయి. అధిక ఉద్రిక్తత సమయంలో ఇంధనం, నిర్వహణ మరియు లాజిస్టిక్స్ ఖర్చులు కూడా ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని కలిగిస్తాయి. భారతదేశం యొక్క దౌత్య మరియు ఆర్థిక చర్యలు పాకిస్తాన్‌ను కొంతవరకు ఒంటరిని చేశాయి. భారత మార్కెట్‌కు ప్రాప్యత కోల్పోవడం (పరిమితం అయినప్పటికీ) గతంలో భారతదేశంలో కొనుగోలుదారులను కనుగొన్న సిమెంట్, పండ్లు మరియు వస్త్రాలు వంటి ఉత్పత్తుల పాకిస్తాన్ ఎగుమతిదారులను దెబ్బతీస్తోంది. అయితే, పాకిస్తాన్ అంతర్జాతీయ ప్రతిష్టకు ఇంకా ఎక్కువ నష్టం జరిగింది.

# డబ్బుల కోసమే పాకిస్థాన్ యుద్ధానికి దిగిందా..?

# అప్పుల కుప్పగా మారుతున్న ఆగని కుట్రలు

డబ్బుల కోసమే పాకిస్థాన్ యుద్ధానికి దిగిందా..? అప్పుల కుప్పగా మారుతున్న ఆగని కుట్రలు

పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కార్యకలాపాల తర్వాత భారత్–పాకిస్తాన్ మధ్య తీవ్రమైన ఘర్షణ ఏర్పడింది. ఈ ఘర్షణ తరువాత, పాకిస్తాన్ ఐఎంఎఫ్ నుండి బిలియన్ డాలర్ల రుణం పొందింది. ఈ రుణం పొందడం వెనుక పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభం మరియు దాని దీర్ఘకాలిక అప్పుల భారం కారణంగా అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.%పహల్గామ్‌లో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడి 26 మందిని చంపేశారు. ఆ తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసింది. ఆ వెంటనే పాకిస్థాన్ భారత్‌పై సైనిక చర్యకు దిగింది. భారత్ వాళ్ల దాడిని అడ్డుకుంటూ, ప్రతి దాడి చేసింది. ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. కానీ, ఉన్నపళంగా అమెరికా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించి చర్చలు కోసం ముందుకొచ్చాయి. ఊహించని ఈ పరిమాణంతో అంతా షాక్ తిన్నారు. కాల్పుల విరమణ కంటే ముందు పాకిస్థాన్ ఐఎంఎఫ్ నుంచి రుణం కావాలని అభ్యర్థించింది. పాక్ అభ్యర్థన మేరకు ఐఎంఎఫ్ ఏకంగా బిలియన్ డాలర్ల ఫండ్ మంజూరు చేసింది. దీంతో.. పాకిస్థాన్ కేవలం అప్పులు కోసమే భారత్‌తో కయ్యానికి కాలు దువ్విందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.వాళ్లకున్న ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు పుట్టవు, కానీ, యుద్ధం అని కన్నీళ్లు పెట్టుకుంటే ఐఎంఎఫ్ లాంటి సంస్థలు జాలి పడి, లేదా పరోక్షంగా చైనా లాంటి దేశాల మద్దతు చేస్తాయనే పాక్ కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కు బిలియన్ డాలర్ల బెయిల్ అవుట్ ప్రకటించింది. కానీ పేద పాకిస్తాన్ ఎంత అప్పులు చేసిందో మీకు తెలుసా? ఆసక్తికరమైన విషయం ఏమిటంటే మొత్తం రుణాన్ని 2 సంవత్సరాలలోపు తిరిగి చెల్లించాలి. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ మొత్తం అప్పుల ఆధారంగా నడుస్తోంది. 1958లో మొదటిసారిగా పాకిస్తాన్ బెయిలౌట్ కోసం తన చేతులను చాచింది. 24 సంవత్సరాల తర్వాత నుండి రుణం తీసుకుంది.ఇతర రుణాలు అన్ని కలిపి ప్రస్తుతం పాకిస్తాన్ 130 బిలియన్ డాలర్ల అప్పుల్లో కూరుకుపోయింది ఉంది. 2027 నాటికి ఈ మొత్తం తిరిగి చెల్లించాలి. అందులో 30 బిలియన్లను 2025 నాటికి, మిగిలిన అప్పును 2027 నాటికి తిరిగి చెల్లించాలని పాక్‌పై ఒత్తిడి ఉంది. పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతుంది. భారత్, పాకిస్తాన్ ఒక రోజు తేడాతో స్వాతంత్ర్యం పొందాయి. నేడు భారత్ ప్రపంచంలో తన ప్రత్యేక ఉనికిని ఏర్పరచుకుంది. అదే సమయంలో పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషించడంలో చాలా బిజీగా ఉంది. దాని పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. నేడు పాక్ విదేశీ మారక నిల్వలు దారుణంగా పడిపోయాయి. బంగ్లాదేశ్ కంటే తక్కువగా ఉన్నాయి. పాకిస్తాన్ తన పరిస్థితిని మెరుగుపరుచుకోవడానికి విదేశీ నిధుల కోసం చేతులు చాస్తుంది.%ఇకపై భారత్ ఉగ్రవాదంపై పోరు చేస్తుంటే, పాకిస్థాన్ భారత్‌పై యుద్ధానికి దిగుతోంది. ఈ క్రమంలో పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడటంతో ఆ దేశానికి తక్షణమే బిలియన్ డాలర్ల బెయిలౌట్‌ను చెల్లించడానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి ఒప్పుకుంది. ఆ డబ్బును వాళ్లు టెర్రరిజాన్ని సపోర్ట్ చేసేందుకు వాడుతారని భారత్ చెబుతున్నప్పటికీ కూడా పాకిస్థాన్‌కు రుణాన్ని మంజూరు చేసింది. అయితే.. అసలు ఈ ఐఎంఎఫ్ అంటే ఏంటి? ఎందుకు రుణాలు ఇస్తుంది? దీనికి డబ్బు ఎలా వస్తుంది? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఐఎంఎఫ్(ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్) ఇందులో 191 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. సభ్య దేశాలన్నీ స్థిరమైన వృద్ధి, శ్రేయస్సును సాధించడంలో సహాయం చేస్తుంది. ఇదే ఐఎంఎఫ్ ప్రధాన ఎజెండా. ఉత్పాదక సామర్థ్యం, ఉద్యోగ సృష్టి, ఆర్థిక శ్రేయస్సుకు అవసరమైన ఆర్థిక స్థిరత్వం, ద్రవ్య సహకారాన్ని ప్రోత్సహించే ఆర్థిక విధానాలలో సభ్య దేశాలకు ఐఎంఎఫ్ మద్దతు ఇస్తుంది. దీనికి ప్రధానంగా మూడు లక్ష్యాలు ఉన్నాయి. 1. అంతర్జాతీయ ద్రవ్య సహకారాన్ని ప్రోత్సహించడం, 2. వాణిజ్యం, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం, 3. శ్రేయస్సుకు హాని కలిగించే విధానాలను అడ్డుకోవడం.ఇకపై భారత్ ఉగ్రవాదంపై పోరు చేస్తుంటే, పాకిస్థాన్ భారత్‌పై యుద్ధానికి దిగుతోంది. ఈ క్రమంలో పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడటంతో ఆ దేశానికి తక్షణమే బిలియన్ డాలర్ల బెయిలౌట్‌ను చెల్లించడానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి ఒప్పుకుంది. ఆ డబ్బును వాళ్లు టెర్రరిజాన్ని సపోర్ట్ చేసేందుకు వాడుతారని భారత్ చెబుతున్నప్పటికీ కూడా పాకిస్థాన్‌కు రుణాన్ని మంజూరు చేసింది. అయితే.. అసలు ఈ ఐఎంఎఫ్ అంటే ఏంటి? ఎందుకు రుణాలు ఇస్తుంది? దీనికి డబ్బు ఎలా వస్తుంది? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఐఎంఎఫ్(ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్)




ఇందులో 191 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. సభ్య దేశాలన్నీ స్థిరమైన వృద్ధి, శ్రేయస్సును సాధించడంలో సహాయం చేస్తుంది. ఇదే ఐఎంఎఫ్ ప్రధాన ఎజెండా. ఉత్పాదక సామర్థ్యం, ఉద్యోగ సృష్టి, ఆర్థిక శ్రేయస్సుకు అవసరమైన ఆర్థిక స్థిరత్వం, ద్రవ్య సహకారాన్ని ప్రోత్సహించే ఆర్థిక విధానాలలో సభ్య దేశాలకు ఐఎంఎఫ్ మద్దతు ఇస్తుంది. దీనికి ప్రధానంగా మూడు లక్ష్యాలు ఉన్నాయి. 1. అంతర్జాతీయ ద్రవ్య సహకారాన్ని ప్రోత్సహించడం, 2. వాణిజ్యం, ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం, 3. శ్రేయస్సుకు హాని కలిగించే విధానాలను అడ్డుకోవడం.ఈ సంస్థ దాని సభ్య దేశాల నుండి వారి సామర్థ్యానికి అనుగుణంగా నిర్ణీత రుసుమును వసూలు చేస్తుంది. దీనిని కోటా అంటారు. సామర్థ్యం అంటే దేశ ఆర్థిక పరిస్థితి, జీడీపీ, విదేశీ వాణిజ్యం మొదలైనవి. దీని ఆధారంగా కోటా నిర్ణయిస్తారు. సభ్యత్వం తీసుకునేటప్పుడు ఆ దేశం ఈ కోటాను చెల్లించాలి. ఇదే ఐఎంఎఫ్‌కి ప్రధాన నిధుల వనరు. ఇది కాకుండా రుణాలపై వడ్డీతో కూడా నిధులు సమకూరుతాయి. అవసరమైతే నిధుల సేకరణకు మరికొన్ని చర్యలు కూడా తీసుకుంటూ ఉంటుంది. ఉదాహరణకు.. ఐఎంఎఫ్ కూడా రుణాలు తీసుకోవచ్చు. ఇది అమెరికా, జపాన్, జర్మనీతో సహా కనీసం మూడు డజన్ల అభివృద్ధి చెందిన దేశాల నుండి ఈ రుణాన్ని తీసుకుంటుంది. దీనిని న్యూ అరేంజ్‌మెంట్స్ టు బారో (%చీూదీ%) అంటారు. ఇది కాకుండా అవసరమైనప్పుడల్లా సభ్య దేశాల నుండి రుణాలు కూడా తీసుకుంటుంది. దీనిని ద్వైపాక్షిక రుణ ఒప్పందాలు అంటారు. ఐఎంఎఫ్‌కి డబ్బు ఎక్కడి నుండి వస్తుంది? ఈ సంస్థ దాని సభ్య దేశాల నుండి వారి సామర్థ్యానికి అనుగుణంగా నిర్ణీత రుసుమును వసూలు చేస్తుంది. దీనిని కోటా అంటారు. సామర్థ్యం అంటే దేశ ఆర్థిక పరిస్థితి, జీడీపీ, విదేశీ వాణిజ్యం మొదలైనవి. దీని ఆధారంగా కోటా నిర్ణయిస్తారు. సభ్యత్వం తీసుకునేటప్పుడు ఆ దేశం ఈ కోటాను చెల్లించాలి. ఇదే ఐఎంఎఫ్‌కి ప్రధాన నిధుల వనరు. ఇది కాకుండా రుణాలపై వడ్డీతో కూడా నిధులు సమకూరుతాయి. అవసరమైతే నిధుల సేకరణకు మరికొన్ని చర్యలు కూడా తీసుకుంటూ ఉంటుంది. ఉదాహరణకు.. ఐఎంఎఫ్ కూడా రుణాలు తీసుకోవచ్చు. ఇది అమెరికా, జపాన్, జర్మనీతో సహా కనీసం మూడు డజన్ల అభివృద్ధి చెందిన దేశాల నుండి ఈ రుణాన్ని తీసుకుంటుంది. దీనిని న్యూ అరేంజ్‌మెంట్స్ టు బారో (%చీూదీ%) అంటారు. ఇది కాకుండా అవసరమైనప్పుడల్లా సభ్య దేశాల నుండి రుణాలు కూడా తీసుకుంటుంది. దీనిని ద్వైపాక్షిక రుణ ఒప్పందాలు అంటారు.

సభ్య దేశాల ఆర్థిక వ్యవస్థపై ఐఎంఎఫ్ నిఘా ఉంచుతుంది. అలాగే క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తూనే ఉంటుంది. ఇది ప్రతి సంవత్సరం సభ్య దేశాల ఆర్థిక స్థితిపై ఒక నివేదికను కూడా విడుదల చేస్తుంది. దేశం కొత్త సంక్షోభంలో పడకుండా చూసుకోవడానికి, ఆర్థిక విధానాలను బలోపేతం చేయడానికి ఐఎంఎఫ్ సూచనలు కూడా ఇస్తుంది.ఐఎంఎఫ్ ఎలా పనిచేస్తుంది? సభ్య దేశాల ఆర్థిక వ్యవస్థపై ఐఎంఎఫ్ నిఘా ఉంచుతుంది. అలాగే క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేస్తూనే ఉంటుంది. ఇది ప్రతి సంవత్సరం సభ్య దేశాల ఆర్థిక స్థితిపై ఒక నివేదికను కూడా విడుదల చేస్తుంది. దేశం కొత్త సంక్షోభంలో పడకుండా చూసుకోవడానికి, ఆర్థిక విధానాలను బలోపేతం చేయడానికి ఐఎంఎఫ్ సూచనలు కూడా ఇస్తుంది.రుణాలు ఇచ్చే సమయంలో కొన్నిసార్లు కఠినమైన షరతులను కూడా విధిస్తుంది.